RNI-TELTEL/2017/72695

17 జూలై 2023

# శుభ తెలంగాణ

సోమవారం | మేడ్చల్

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

సంపుటి : 6, సంచిక :132

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## బోనాలకు ఆహ్వానించలేదు

తెలంగాణ ప్రజలకు బోనాలు శుభాకాంక్షలు తెలియజేసిన తమిళిసై

రాజ్ భవన్ మహిళలు బోనాలకు ఆహ్వానించారని వెల్లడి

నల్లపోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించిన గవర్నర్

వివరాలు 2లో..





## శరద్‌పవార్‌ను కలిసిన అజిత్ పవార్!

- ముంబయిలో శరద్‌పవార్‌తో అజిత్, ప్రఫుల్ పటేల్, భుజ్‌బల్ తదితరుల భేటీ
- ఎన్సీపీలో తిరుగుబాటు తర్వాత తొలిసారి కలిసిన బాబాయ్ అబ్బాయ్
- పార్టీ కలిసి ఉండాలని శరద్‌ను కోరామన్న ప్రఫుల్ పటేల్

వివరాలు 2లో..



## ఇంటర్నెట్‌ను నిలిపేసే ఒకే ఒక్క ప్రజాస్వామ్య దేశం మనదే

- కేంద్రంపై విరుచుకుపడిన కాంగ్రెస్ ఎంపీ
- ఇంటర్నెట్‌ను నిషేధిస్తే అల్లర్లు అదుపులోకి వస్తాయనుకోవడం అపోహేనన్న శశిథరూర్
- ఇంటర్నెట్ నిషేధం వల్ల లాభాల కంటే నష్టాలే ఎక్కువంటూ ట్వీట్

వివరాలు 2లో..

# చంద్రబాబు వారసుడు రేవంత్

పిచ్చోని చేతిలో రాయిలా మారింది రాష్ట్రంలో కాంగ్రెస్ పరిస్థితి.. మంత్రి హరీశ్ రావు

ఉచిత విద్యుత్ అంశంలో రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు

భగ్గుమంటున్న బీఆర్ఎస్ మంత్రులు

3 గంటల కరెంటు ఎలా సరిపోతుందో రేవంత్ చెప్పాలన్న హరీశ్

ఉచిత విద్యుత్ పై చర్చ జరిగితే బీఆర్ఎస్ కే లాభమని వెల్లడి




**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాష్ట్ర మంత్రి హరీశ్ రావు కాంగ్రెస్ పార్టీపై కీలక వ్యాఖ్యలు చేశారు. పిచ్చోని చేతిలో రాయిలా మారింది రాష్ట్రంలో కాంగ్రెస్ పరిస్థితి అని ఎద్దేవా చేశారు. ఆదివారం తెలంగాణ భవన్ లో జహీరాబాద్, సంగారెడ్డి నుంచి పలువురు నేతలు మంత్రి హరీశ్ రావు సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. వ్యవసాయం దండగ అన్న చంద్రబాబుకు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అసలైన వారసుడు అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎలాగైతే చంద్రబాబు ఆనాడు వ్యవసాయం దండగ అన్నాడో ఇవాళ రేవంత్ రెడ్డి రైతులకు మూడు గంటల కరెంట్ ఇస్తే చాలు అని అంటున్నారని చెప్పారు. టీడీపీలో ఉన్నప్పుడు కరెంట్ సరిగ్గా ఇవ్వడం లేదని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డ రేవంత్.. ఇవాళ కాంగ్రెస్ లోకి పోగానే మాట మార్చారని అన్నారు. పార్టీ మారినంత ఆనాడు రేవంత్ మాట్లాడిన మాటలు మారుతాయా అని ప్రశ్నించారు. మూడు గంటల కరెంట్ ఇస్తే ఒక గుంట కూడా పారదని రైతులు చెబుతోంటే.. రేవంత్ రెడ్డి మాత్రం మూడు గంటలు చాలు అంటూ

వివరాలు 2లో..

## కబ్జాలు, కమీషన్లు బీఆర్ఎస్ పేటెంట్ అయిపోయాయి..

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ బీఆర్ఎస్ పై సంచలన ఆరోపణలు చేశారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశా రు. కబ్జాలు, కమీష న్లు, సెటి ల్మెంట్లు, దందాలు బీఆర్ఎస్ పేటెంట్ అయిపోయాయని అన్నా రు. బీఆర్ఎస్ లోని నాయకులు అవినీతికి పాల్పడుతున్నారని చెప్పారు. ఆ పార్టీలోని ఓ మోస్తరు

వివరాలు 2లో..



## 10 గంటలు కూడా ఉచిత కరెంటు ఇవ్వడం లేదు



తెలంగాణ రైతులకు రేవంత్ రెడ్డి బహిరంగ లేఖ!

రుణమాఫీ ఎప్పుడు చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించాలన్న రేవంత్

రైతులను మోసం చేయడంలో కేసీఆర్ ది ఆల్ టైం రికార్డు అని విమర్శ

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ రైతులకు పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. రుణమాఫీ ఎప్పుడు చేస్తారంటూ కేసీఆర్ ప్రభుత్వాన్ని నిలదీయాలని రైతులకు పిలుపునిచ్చారు. వ్యవసాయానికి కనీసం 10 గంటలు కూడా ఉచిత కరెంటు ఇవ్వడం లేదని ఆరోపించారు. ఇప్పుడు రైతుతోనే రాజకీయం చేయడానికి బీఆర్ఎస్ బయల్దేరిందని ఆరోపించారు. రైతు వేదికలను ఇన్నాళ్లు అలంకార ప్రాయంగా ఉంచి.. ఇప్పుడు వాటిని రాజకీయ వేదికలుగా మార్చడానికి అధికార

వివరాలు 2లో..

## కాంగ్రెస్ సన్నాసుల మాటలను ప్రజలు వినొద్దు

- ఉచిత విద్యుత్ పై బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం
- రైతులకు కాంగ్రెస్ ఏనాడూ ఉచిత విద్యుత్ ఇవ్వలేదన్న కేటీఆర్
- తెలంగాణ రైతాంగానికి కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలని డిమాండ్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఉచిత విద్యుత్ అంశంలో తెలంగాణ అధికార పక్షం బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య విమర్శల పర్వం కొనసాగుతోంది. కాంగ్రెస్ పార్టీ దశాబ్దాలుగా రైతులను దగా చేసిందని మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి కాంగ్రెస్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులకు కాంగ్రెస్ ఏనాడూ

వివరాలు 2లో..



## లాల్ దర్వాజ బోనాలు.. పోటెత్తిన భక్తులు

హైదరాబాద్ లో ఘనంగా ప్రారంభమైన లాల్ దర్వాజ బోనాల జాతర

వివరాలు 2లో..

అమ్మవారి సన్నిధికి పోటెత్తిన భక్తులు

కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసిన పోలీసులు

బోనాలు జరిగే ప్రాంతంలో ట్రాఫిక్ ఆంక్షలు



# 10 గంటలు కూడా ఉచిత కరెంటు ఇవ్వడం లేదు

- మొదటి పేజి తరువాయి
పార్టీ బరితెగించిందని మండిపడ్డారు. రైతు రుణమాఫీ కోసం ఇన్నాళ్లూ కళ్లు కాయలు కాసేలా ఎదురు చూశామని రేవంత్ రెడ్డి చెప్పారు. చివరి బడ్జెట్ కూడా ప్రవేశపెట్టడం అయిపోయిందని, ఇక రుణమాఫీ ఉండదన్న విషయంపై స్పష్టత వచ్చిందని అన్నారు. "రాష్ట్రంలో రుణమాఫీకి అర్హులైన రైతుల సంఖ్య 31 లక్షలు. రూ.20 వేల కోట్ల మేర మాఫీ చేయాల్సిన ప్రభుత్వం రైతులను నిలువునా మోసం చేసింది. కేసీఆర్ మాటలకు మోసపోయి అప్పుల ఊబిలో చిక్కిన మన సహచరులు దిక్కుతోచని స్థితిలో ఆత్మహత్యలకు ఒడిగడుతున్నారు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం సేకరించిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేస్తామని జారీ చేసిన ఆదేశాలు కాగితాలకే పరిమితమయ్యాయని రేవంత్ విమర్శించారు. జూన్ 15 నాటికి రూ.6,800 కోట్ల మేర బకాయిలు ఉన్నాయని చెప్పారు.

గత 9 ఏళ్లలో లక్షల ఎకరాల అసైన్డ్ భూములను పేదల నుంచి ప్రభుత్వం లాక్కుందని ఆరోపించారు. పేద గిరిజన, దళిత బిడ్డలకు భూములు ఇవ్వడానికి ప్రభుత్వానికి చేతులు రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో పోడు భూముల పట్టాలపై కేసీఆర్ ప్రభుత్వం హడావుడి మొదలు పెట్టిందని మండిపడ్డారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పి 10 గంటలు కూడా ఇవ్వడం లేదని రేవంత్ ఆరోపించారు. సబ్ స్టేషన్‌లో లాగ్ బుక్ లే ఇందుకు సాక్ష్యాలని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఈ ఆధారాలను బయటపెట్టడంతో ప్రభుత్వం ఉలిక్కిపడిందని, అందుకే అన్ని సబ్ స్టేషన్లలో లాగ్ బుక్‌లను ప్రభుత్వం వెనక్కు తెప్పించుకుందని అన్నారు.

"రైతులను మోసం చేసిన విషయంలో కేసీఆర్ ది ఆల్ టైం రికార్డు. రైతు వేదికల సాక్షిగా రాజకీయానికి బీఆర్ఎస్ నేతలు వస్తున్నారు. ఆ రైతు ద్రోహులకు బుద్ధి చెప్పడానికి ఇదొక అవకాశం. రైతు రుణమాఫీ ఎప్పుడు చేస్తారో ప్రశ్నించండి. ధాన్యం డబ్బులు ఎప్పుడు జమ చేస్తారో ప్రశ్నించండి. పోడు భూములకు పట్టాలు ఎప్పుడు ఇస్తారో ప్రశ్నించండి" అని రేవంత్ పిలుపునిచ్చారు.

# బోనాలకు ఆహ్వానించలేదు

**హైదరాబాద్** :తెలంగాణ గవర్నర్ తమిళిసై.. రాష్ట్ర ప్రజలకు బోనాల శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలను అమ్మవారు చల్లగా చూడాలని కోరుకున్నట్లు చెప్పారు. ఈ రోజు రాజ్ భవన్ లో నిర్వహించిన వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. లాల్‌దర్వాజా బోనాల సందర్భంగా తమిళిసై బోనం ఎత్తుకున్నారు. రాజ్ భవన్ లోపల నుంచి బయట వరకు ఊరేగింపుగా బోనాన్ని గవర్నర్, మహిళా సిబ్బంది తీసుకొచ్చారు. నల్లపోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించి వడి బియ్యం పోశారు. తర్వాత తమిళిసై మీడియాతో మాట్లాడుతూ.. "బోనాల పండుగకు నాకు ఎలాంటి అధికారిక ఆహ్వానం అందలేదు. రాజ్ భవన్ మహిళలు మాత్రమే నన్ను బోనాలకు ఆహ్వానించారు" అని వివరించారు. ఎప్పటిలాగే ఈసారి కూడా తెలంగాణ ప్రభుత్వం నుంచి ఆహ్వానం రాలేదని తమిళిసై చెప్పారు. రాజ్‌భవన్ పరివార్‌తోనే వేడుకలు చేసుకున్నానని తెలిపారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా బోనాలు జరుపుకొంటున్నారని.. ప్రజలకు అన్ని

సౌకర్యాలూ అందాలని అమ్మవారిని కోరుకున్నట్లు గవర్నర్ తెలిపారు. మరోవైపు చంద్రయాన్-3ను విజయవంతంగా ప్రయోగించిన ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు.

# ఐపీఎల్ లో ఏపీ జట్టు విషయంలో జగన్ దూకుడు!

క్రికెట్ ను మతంగా భావించే దేశం ఏదైనా ఉందంటే అది భారతదేశం అని అంటారు. క్రికెట్ పుట్టిన ఇంగ్లాండ్ దేశస్తులతో సైతం ఈ మాట చెప్పించుకోగలుగుతున్నారంటే... భారత్ లో క్రికెట్ స్థాయి స్థానం ఆ స్థాయిలో ఉంటుంది. ఈ సమయంలో ఐపీఎల్ లో ఏపీ టీం విషయంలో ఒక అప్డేట్ తెరపైకి వచ్చిందని తెలుస్తుంది. అవును... ఏమాత్రం పరిచయం అవసరంలేని టోర్నమెంట్స్ లో ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) లెవెలే వేరని అంటుంటారు. ఇందులో భాగంగా... ఏడాదికి ఒకసారి జరిగే ఈ టోర్నమెం ట్ కోసం అటు క్రీడాకారులు ఇటు క్రీడాభిమానులూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తారనడంలో అతిశయోక్తి లేదు. ఈ సమయంలో ఐపీఎల్ లో ఏపీ టీం విషయంలో జగన్ దూకుడు ప్రదర్శిస్తున్నారని తెలుస్తుంది. ప్రస్తుతం ఐపీఎల్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ చెన్నై సూపర్ కింగ్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఢిల్లీ క్యాపిటల్స్ గుజరాత్ టైటాన్స్ కోల్ కతా నైట్ రైడర్స్ లక్నో సూపర్ జెయింట్స్ ముంబై ఇండియన్స్ పంజాబ్ కింగ్స్ రాజస్థాన్ రాయల్స్ అనే పది జట్లు ఉన్న సంగతి తెలిసిందే. వీటి సరసన ఏపీ టీం కూడా చేరేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) ను జగన్ ఆదేశించినట్లు సమాచారం. ఇందులో భాగంగా... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టును ఐపీఎల్ లో చేర్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని.. ఈ మేరకు రోడ్ మ్యాప్ ను సిద్ధం చేయాలని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ)ని సీఎం జగన్ ఆదేశించినట్లు తెలుస్తుంది. బీసీసీఐ కొత్త ఫ్రాంచైజీల కోసం విండోను తెరిస్తే.. కొత్త ఫ్రాంచైజీని బిడ్డింగ్ ద్వారా స్వంతం చేసుకోవాలి. దీనికోసం ఇప్పటికే పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలతో ఏసీఏ చర్చలు జరుపుతోందని అంటున్నారు. విషయంలో జగన్ సూచనల మేరకు ఐపీఎల్ లో ఆంధ్రప్రదేశ్ క్రికెట్ జట్టును పొందేందుకు ఏసీఏ అధ్యక్షుడు శరత్ చంద్రారెడ్డి కార్యదర్శి గోపీనాథ్ రెడ్డి చర్చలు జరుపుతున్నారని సమాచారం. ఇందులో భాగంగా... ఐపీఎల్ లో ఏపీ జట్టు ఫ్రాంచైజీని కోరుతున్న రాష్ట్ర ప్రభుత్వం.. ఆ జట్టును సొంతం



చేసుకునేందుకు అగ్రశ్రేణి వ్యాపారవేత్తలతో మాట్లాడుతోందని అంటున్నారు. ఏది ఏమైనా... రాబోయే రోజుల్లో ఐపీఎల్ లో ఏపీ టీం సందడి చేసే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని తెలుస్తుంది.

# పవన్ తో వైసీపీ మాజీ నేత భేటీ... తెరపైకి కొత్త చర్చ!



ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఏపీలో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయని తెలుస్తుంది. ఇదే సమయంలో వారాహియాత్ర గోదావరి జిల్లాల్లో జరిగితే ఎఫెక్ట్ పక్క ప్రాంతాల్లో కనిపిస్తుందనే కామెంట్లు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వైసీపీ మాజీ నేత.. పవన్ తో భేటీ అయ్యారనే వార్త చర్చనీయాంశంగా మారింది. రెండు రోజుల క్రితం అధికార వైసీపీకి రాజీనామా చేసిన విశాఖ జిల్లా వైసీపీ మాజీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు... త్వరలో జనసేనలో చేరతారనే ప్రచారం జరిగిన సంగతి తెలిసిందే. అయితే ఆ ప్రచారానికి బలం చేకూరుస్తూ ఆయన తాజాగా పవన్ తో సమావేశమయ్యారని తెలుస్తుంది. దీంతో... పవన్ తో భేటీ తరువాత తన చేరిక పైన రమేష్ బాబు స్పష్టత ఇచ్చారని అంటున్నారు. వచ్చే ఎన్నికల్లో రమేష్ బాబుకు టిక్కెట్ విషయంలో పవన్ నుంచి కచ్చితమైన హామీ దక్కినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా... ఈ నెల 20న తన అనుచరులతో కలిసి కలిసి పంచకర్ల అధికారికంగా జనసేనలో చేరనున్నారని అంటున్నారు.ఈ సందర్భంగా స్పందించిన పంచకర్ల... జనసేన పార్టీ భావజాలం రాష్ట్ర శ్రేయస్సు కోసం పవన్ పడుతున్న తపన చూసి తాను కూడా ఒక సైనికుడిలా ఆయన వెంట నడవాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారని అంటున్నారు. ఇదే సమయంలో పార్టీ ఉన్నతి కోసం పవన్ ఎలాంటి బాధ్యతలు అప్పగించినా నూటికి నూరుపాళ్లు న్యాయం చేస్తామని రమేష్ బాబు వివరించారని సమాచారం. మరోపక్క టీడీపీ - జనసేన పొత్తు ఖాయమంటూ వార్తలొస్తున్న తరుణంలో... పొత్తు అనివార్యమని ఇరు పార్టీలూ భావిస్తున్నాయనే ఊగాహాణాలు వెలువడుతున్న సమయంలో... విశాఖలో కీలకమైన పెందుర్తి నియోజకవర్గం తెరపైకి వచ్చిందని అంటున్నారు. కారణం... పెందుర్తి నుంచి జనసేన పార్టీ తరుపున రమేష్ బాబుకు హామీ లభించిందనే చర్చ ఆసక్తికరంగా మారుతోందని అంటున్నారు పరిశీలకులు.

కాగా... పెందుర్తి నియోజకవర్గం నుంచి వరుసగా మూడుసార్లు టీడీపీ నుంచి బండారు సత్యనారాయణ మూర్తి పోటీ చేసిన సంగతి తెలిసిందే. 2014 ఎన్నికల్లో గెలిచిన ఆయన... 2009 2019 ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు!

# సగానికి పడిపోయిన ట్విట్టర్ ఇన్ కం... షరతుల ఎఫెక్ట్?

నిత్యం వార్తల్లో నిలుస్తూ ప్రతీ రోజూ ఏదో ఒక సంచలనం దిశగా ప్రకటనలు చేస్తారు కీలమైన నిర్ణయాలు తీసుకుంటుంటారు అనే పేరున్న ట్విటర్ యజమాని ఎలాన్ మస్క్... తన ట్విట్టర్ కంపెనీలో నగదు కొరతపై కీలక వ్యాఖ్యలు చేశారని తెలుస్తుంది! అవును... తమ కంపెనీలో నగదు కొరత తీవ్రంగా ఉందని ట్విటర్ చీఫ్ ఎలాన్ మస్క్ ప్రకటించారని తెలుస్తుంది. ఇందులో ముఖ్యంగా యాడ్ రెవిన్యూ సగానికి పడిపోయిందని చెబుతున్నారంట. ఇదే సమయంలో భారీగా రుణాలు ఉండటంతో ఈ పరిస్థితి తలెత్తిందని వివరించారని అంటున్నారు. వాణిజ్య ప్రకటనల ఆదాయంలో 50శాతం తగ్గుదల కారణంగా తామింకా లోటు బడ్జెట్ లోనే కొనసాగుతున్నట్లు మస్క్ తెలిపారని తెలుస్తుంది. ఇదే సమయంలో దీనికి తోడు రుణభారం చాలా ఎక్కువగా ఉందని.. లోటు నుంచి మిగులు దశకు చేరడం చాలా ముఖ్యం అని అభిప్రాయపడ్డారని అంటున్నారు. ట్విటర్ లో పెట్టుబడుల పునర్ వ్యవస్థీకరణపై ఓ నెటిజన్ మస్క్ ను అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఈ విషయాన్ని వెల్లడించారని తెలుస్తుంది. ఇదే సమయంలో ప్రస్తుతం కంపెనీ సీటీవోగా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్న మస్క్... ఈ ఏడాది 4.5 బిలియన్ డాలర్ల ఆదాయం వస్తుందని అంచనావేశారట. అయితే పరిస్థితులు మారిపోవడంతో... తర్వాత ఆ అంచనాలను కూడా 3 బిలియన్ డాలర్లకు కుదించారని తెలుస్తుంది. అయితే 2021లో 5.1 బిలియన్ డాలర్లతో పోలిస్తే ఇది చాలా తక్కువ అని తెలుస్తుంది. అయితే... ట్విట్టర్ ను ఆధీనంలోకి తీసుకున్నప్పటినుంచీ మస్క్ కొన్ని కాస్ట్ కటింగ్ చర్యలు చేపట్టారని అంటున్నారు. అయినప్పటినీ అవేవీ సత్ఫలితాలు ఇవ్వలేదని తెలుస్తుంది. ఇదే సమయంలో భారీ సంఖ్యలో ఉద్యోగులను కూడా తొలగించారు. ఇలా ఎన్ని రకాల ప్రయత్నాలు చేసినా ట్విట్టర్ ఆదాయం పెరగలేదని తెలుస్తుంది. అయితే యాడ్ రెవిన్యూ పడిపోవడానికి ఈ మధ్య కాలంలో ఎలన్ మస్క్ తీసుకున్న కొన్ని నిర్ణయాలు కూడా కారణం అని కొంతమంది పరిశీలకుల అభిప్రాయం అని తెలుస్తుంది. ఇందులో భాగంగా... ఇప్పటికే బ్లూ టిక్ సబ్ స్క్రిప్షన్ పేరిట నిబంధనలు పెట్టిన మస్క్.. ఎక్కువ మంది వెరిఫై అకౌంట్లు తీసుకునేలా సరికొత్త ప్లాన్ చేసిన సంగతి తెలిసిందే. ఇదే సమయంలో... పోస్టులను చూసేందుకు లిమిట్ సెట్ చేసిన మస్క్... ఒక రోజులో ఎవరు ఎన్ని పోస్టులను చదవవచ్చనే దానిపై తాత్కాలిక పరిమితులను అమలు చేస్తున్నట్లు ప్రకటించారు కూడా. ఇలా ట్విట్టర్ ను ఒక ప్రయోగశాలగా చేసి



చేపడుతున్న ఈ చర్యలతో వినియోగదారులు కూడా కొంత అసంతృప్తికి గురయ్యారని అంటున్నారు. ఆ ప్రభావం కూడా యాడ్ రెవిన్యూ పై ఎఫెక్ట్ చూపించి ఉండొచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారని తెలుస్తోంది!

## కబ్జాలు, కమీషన్లు బీఆర్ఎస్ పేటెంట్ అయిపోయాయి..

- మొదటి పేజి తరువాయి
నాయకురాలే రూ.30 కోట్ల విలువైన స్థలాన్ని ఆక్రమించారంటే ఇక అసలు దొరలు ఎన్ని వేల కోట్ల భూములు కబ్జా చేశారో ఊహించుకోవచ్చని పరోక్షంగా సీఎం కేసీఆర్, ఆయన కుమారుడు, మంత్రి కేటీఆర్ పై ఆరోపణలు గుప్పించారు. బీఆర్ఎస్ ను గద్దె దించితే తప్ప ఈ అవినీతికి అంతం ఉండదని అన్నారు. బహుజన రాజ్యంలో బీఆర్ఎస్ నాయకులు అక్రమంగా సాధించుకున్న భూములను స్వాధీనం చేసుకొని ప్రజలకు పంచిపెడుతామని అన్నారు.

## ఇంటర్నెట్‌ను నిలిపేసే ఒకే ఒక్క ప్రజాస్వామ్య దేశం మనదే

:ఇంటర్నెట్‌ను ఎప్పుడు పడితే అప్పుడు మూసివేసే ఏకైక ప్రజాస్వామ్య దేశం భారత్ మాత్రమేనని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ విమర్శించారు. ఎక్కడ ఏ చిన్న ఘర్షణలు జరిగినా అవి ఇతర ప్రాంతాలకు విస్తరించకుండా ముందుజాగ్రత్త చర్యగా ప్రభుత్వం ఇంటర్నెట్ సేవలను నిలిపివేస్తూ ఉంటుంది. కాగా, జాతుల మధ్య ఘర్షణలతో రెండు నెలలుగా అట్టుడుకుతున్న మణిపూర్‌లోనూ ప్రభుత్వం ఇంటర్నెట్ సేవలను నిలిపివేసింది. నిషేధాన్ని ఎత్తివేయాలంటూ మణిపూర్ హైకోర్టు ఆదేశించడంతో ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై సుప్రీంకోర్టు విచారించడానికి ఒక రోజు ముందు శశిథరూర్ తాజాగా చేసిన ట్వీట్ ప్రాధాన్యం సంతరించుకుంది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీపై పార్లమెంటరీ స్టాండింగ్ చైర్మన్‌గా ఉన్న శశిథరూర్ మాట్లాడుతూ.. ఇంటర్నెట్ సేవల నిలిపివేత హింసను అడ్డుకున్నట్టు ఎలాంటి ఆధారాలు కమిటీకి లభ్యం కాలేదన్నారు. ఇంటర్నెట్ సేవల నిలిపివేత వల్ల ఉపయోగం కంటే ప్రజలకు కలిగే అసౌకర్యమే ఎక్కువని తాజా ట్వీట్‌లో పేర్కొన్నారు. ఇది రిఫ్లెక్సివ్ బ్యూరోక్రటిక్ చర్య తప్ప మరోటి కాదని విమర్శించారు. ఇంటర్నెట్ ఇప్పుడు ప్రజల జీవితాలతో మమేకం అయిందని, బ్యాంకింగ్, క్రెడిట్‌కార్డు లావాదేవీలు, ఎన్‌రోల్‌మెంట్లు, ఎగ్జామ్స్ వంటివన్నీ ఇంటర్నెట్‌పైనే ఆధారపడి ఉన్నాయన్నారు. ఈ విషయంలో సుప్రీంకోర్టు పౌరుల తరపున నిలబడుతుందని ఆశిస్తున్నట్టు చెప్పారు. ఇలాంటి భయంకరమైన చర్యలకు కోర్టు ఇప్పుడే ముగింపు పలకాలని కోరుకుంటున్నట్టు ట్విట్టర్‌లో రాసుకొచ్చారు. మణిపూర్‌లో ప్రభుత్వం ఇంటర్నెట్‌పై విధించిన నిషేధాన్ని తొలగించాలంటూ మణిపూర్ హైకోర్టు ఈ నెల 7న ఆదేశించింది. ఈ తీర్పును సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. రేపు దీనిపై విచారణ జరగనుంది.

## శరద్‌పవార్‌ను కలిసిన అజిత్ పవార్!

:మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇటీవల ఎన్సీపీలో తిరుగుబాటు చేసిన అజిత్ పవార్ వర్గం.. ఆ పార్టీ అధినేత శరద్ పవార్‌ను కలిసింది. ముంబయిలో జరిగిన ఈ భేటీలో డిప్యూటీ సీఎం అజిత్ పవార్, ప్రఫుల్ పటేల్, ఛగన్ భుజ్‌బల్, దిలీప్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్సీపీలో తిరుగుబాటు తర్వాత చీలిక వర్గం నేతలు శరద్‌పవార్‌ను కలవడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా ప్రఫుల్ పటేల్ మాట్లాడుతూ.. "ఈ రోజు మా దేవుడు, మా నాయకుడిని కలిశాం. శరద్‌పవార్ ఆశీస్సుల కోసమే వచ్చాం" అని తెలిపారు. "మేం ఎలాంటి అపాయింట్‌మెంట్ అడగకుండానే వచ్చాం. శరద్ పవార్ ఇక్కడికి ఓ మీటింగ్ కోసం వచ్చారని తెలుసుకుని.. మేమూ వచ్చాం. తామంతా ఆయన్ను చాలా గౌరవిస్తామని, ఎన్సీపీ కలిసి ఉండాలని చెప్పాం. దీని గురించి సరిగ్గా ఆలోచించి భవిష్యత్తులో తమకు సహాయం చేయాలని అభ్యర్థించాం. కానీ శరద్ పవార్ మాకు సమాధానం ఇవ్వలేదు.. కేవలం మేము చెప్పింది విన్నారు" అని వివరించారు.

## చంద్రబాబు వారసుడు రేవంత్

- మొదటి పేజి తరువాయి
రైతులకు అన్యాయం చేయాలని చూస్తున్నారని అన్నారు. ఆనాడు విద్యుత్ మంత్రిగా ఉన్న పొన్నాల లక్ష్మయ్య సొంత ఊరిలో కూడా రైతులకు మూడు గంటల విద్యుత్ ఇవ్వని కాంగ్రెస్.. నేడు 24 గంటల కరెంట్ ఇస్తామంటే ప్రజలు నమ్మబోరని అన్నారు. కాంగ్రెస్ అంటే కాలిపోయిన మోటర్లు, పేలిపోయిన ట్రాన్స్ ఫార్మర్లు అని తెలిపారు. ఈ తొమ్మిదేళ్లలో రైతుల కోసం, కరెంట్ కోసం కాంగ్రెస్ పార్టీ ఏనాడైనా అసెంబ్లీలో మాట్లాడిందా అని ఆయన నిలదీశారు. కాంగ్రెస్ నాయకులు ఎన్ని చెప్పినా రైతులు వారి మాటలు నమ్మబోరని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని మంత్రి ధీమా వ్యక్తం చేశారు.

## లాల్ దర్వాజ బోనాలు.. పోటెత్తిన భక్తులు

**హైదరాబాద్** :ఆషాఢ బోనాల ఉత్సవాలతో హైదరాబాద్ మహా నగరం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుం ది. ఉత్సవాల్లో భాగంగా ఇవాళ పాతబస్తీలోని లాల్ దర్వాజ్ సింహవాహిని అమ్మవారికి బోనాలు సమర్పించుకుంటున్నారు భక్తులు. డప్పు చప్పుళ్లు, ఆడపడుచుల సందడి, పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో భాగ్యన గరం పులకించిపోతోంది. తెల్లవారుజాము నుంచే అమ్మవారికి బోనాలు సమర్పించుకుంటున్నారు భక్తులు.సింహవాహిని మహంకాళి అమ్మవారి ఆలయానికి ఉదయం నుంచే భక్తులు క్యూ కట్టారు. బోనాలు సమర్పించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్నారు. ఇందుకోసం అధికారులు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. తెల్లవారు జామున అమ్మవారికి బలిహరణం, దేవీ అభిషేకం తర్వాత భక్తులు బోనాలు సమర్పిస్తున్నారు. ఆలయాలన్నీ విద్యుత్ కాంతులతో మెరిసిపోతున్నాయి. అన్ని ప్రధాన ఆలయాల్లో అమ్మవార్లకు ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలను అందజేయనున్నారు.లాల్ దర్వాజ సింహవాహిని అమ్మవారికి తొలిబోనం సమర్పించారు మాజీ మంత్రి దేవేందర్ గౌడ్ కుటుంబ సభ్యులు. ఉదయం బీజేపీ నేత, దేవేందర్ గౌడ్ కొడుకు వీరేందర్ దంపతులు అమ్మవారి అభిషేకంలో పాల్గొన్నారు. ఉదయం ఆలయంలో అభిషేకం, ప్రత్యేక పూజల తర్వాత భక్తులను దర్శనానికి అమనుతి ఇచ్చారు. పాతబస్తీలో బోనాల ఉత్సవాలతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. పాతబస్తీలో 15 వందల పోలీసులు బందోబస్తులో ఉన్నారు. బోనాలు జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు పెట్టారు

## కాంగ్రెస్ సన్నాసుల మాటలను ప్రజలు వినొద్దు

- మొదటి పేజి తరువాయి
ఉచిత విద్యుత్ ఇవ్వలేదని స్పష్టం చేశారు.

కాంగ్రెస్ నేతల మాటలు విడ్డూరంగా ఉన్నాయని, మూడెకరాల పొలం తడవాలంటే మూడు గంటల కరెంట్ సరిపోతుందా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి, జీవన్ రెడ్డి, శ్రీధర్ బాబు ఏం సమాధానం చెబుతారు? అంటూ కేటీఆర్ నిలదీశారు. టీపీసీసీ అధ్యక్షుడు రాసిందే రాత, గీసిందే గీత అన్నట్టుగా పరిస్థితి ఉందని విమర్శించారు. కాంగ్రెస్ సన్నాసుల మాటలను ప్రజలు వినొద్దని సూచించారు. కాంగ్రెస్ రాబందుల పార్టీ అని అభివర్ణించారు. రాహుల్ గాంధీకి ఎడ్లు, వడ్లు తెలియవని, ఆయనకు తెలిసిందల్లా పబ్బు, క్లబ్బు మాత్రమేనని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

## మోచి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాలు



**శుభ తెలంగాణ :** నిజామాబాద్ జిల్లా బాల్కొండ , కిసాన్ నగర్ గ్రామాల మోచి సంఘము ఆధ్వర్యంలో ఆదివారం బోనాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మోచి సంఘం సభ్యులు తెలుపుతూ సంఘము ఆధ్వర్యంలో మొదటి సంవత్సరం బోనాలు కుటుంబ సతి సమేతంగా ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో, బాల్కొండ , కిసాన్ నగర్ మోచి సంఘము అధ్యక్ష కార్యదర్శులు , సంఘ సభ్యులు ,మోచి సంఘము మహిళలు పాల్గొన్నారు.

## భానోత్ శంకరన్న మానుకోట ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ కాయం.

- బీఆర్ఎస్ నెల్లికుదురు సోషల్ మీడియా ఇంచార్జ్ బొమ్మెర అనిల్ గౌడ్.
- వేములవాడ రాజన్న ను దర్శించుకుని మొక్కుకున్న బొమ్మెర అనిల్ గౌడ్.



**శుభ తెలంగాణ :** మహబూబాబాద్ శాసనసభ్యులుగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన చంద్రశేఖర రావు ఆశీర్వాదంతో మహబూబాబాద్ అభివృద్ధి ప్రదాత భానోత్ శంకర్ నాయక్ హ్యాట్రిక్ ఖాయమని భారత రాష్ట్ర సమితి బి ఆర్ ఎస్ నెలకుదురు మండల సోషల్ మీడియా ఇన్చార్జి బొమ్మెర అనిల్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం వేములవాడ రాజన్నను దర్శించుకొని మానుకోట శాసనసభ్యులుగా మూడోసారి గెలవాలని నెల్లికుదురు సోషల్ మీడియా ఇంచార్జ్ కోరుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బొమ్మెర అనిల్ గౌడ్ మాట్లాడుతూ మహబూబాబాద్ నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా వరుసగా రెండవసారి గెలిచి ఈ నియోజకవర్గంలో జరగనంత అభివృద్ధిని మహబూబాబాద్ అభివృద్ధి చేసిన ప్రజా నాయకుడు శంకర్ నాయక్ అని కొనియాడారు. మహబూబాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులుగా మూడవసారి హ్యాట్రిక్ సాధించి దేశంలోనే ఎక్కడలేని విధంగా మహబూబాబాద్ నియోజకవర్గాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలిపేందుకు బానోత్ శంకర్ నాయక్ ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజలందరూ అభివృద్ధి చేస్తున్న వారికే పట్టం కడతారని మహబూబాబాద్ నియోజకవర్గంలో కూడా మూడోసారి శంకరన్నను ప్రజలు గెలిపించడం ఖాయమని అన్నారు.

## మేడారం సమ్మక్క సారలమ్మ ను దర్శించుకున్న సాధన యూత్ సభ్యులు



**శుభ తెలంగాణ :**గీసుగొండ మండలం కొమ్మాల గ్రామానికి చెందిన సాధన యూత్ అసోసియేషన్ సభ్యులు మేడారం సమ్మక్క సారలమ్మ దేవస్థానం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## బేడ(బుడగ)జంగాల ఆధ్వర్యంలో వనభోజనాలు




**శుభ తెలంగాణ : జూలై 16 (తొర్రూర్ డివిజన్ )** తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని బేడ(బుడగ)జంగాలు వనభోజనాలకు తరలి వెళ్లి సందడి చేశారు.తొర్రూర్ పట్టణానికి చెందిన చిన్నాటి స్నేహితుల ఆధ్వర్యంలో వనదేవతకి స్నేహితులందరూ కలిసి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....వన భోజనాలు చేయడం ఆనాదిగా వస్తున్న ఆనవాతి అని అన్నారు. బంధుమిత్రులు, కుటుంబ సమేతంగా చెట్ల మధ్యలో కింద కూర్చొని విస్తర్ల పై భోజనాలు చేసి ఆనందంగా గడుపుతామన్నారు.ఆహ్లాదకరమైన వాతావరణంలో బంధుమిత్రులతో కుటుంబ సభ్యులతో కలిసి ఒక పిక్నిక్ లాగా వనభోజనాలకు వెళ్లి స్నేహంగా ప్రేమగా.. సమైక్యత భావంతో కార్యక్రమం జగుపుకుంటామని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మోటం రామారావు,నిడిగొండ సుబ్రహ్మణ్యం,కొండపల్లి నాగ, కిన్నెర వెంకటేష్, పస్తం సాంబ తదితరులు పాల్గొన్నారు.

# వట్టి పోయిన వాగుల్లోకి కాళేశ్వర జలాలు - మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి





- వర్షాలు లేకున్నా అన్నదాతకు బాసటగా నిలవడం ఒక్క కేసిఆర్ తోనే సాధ్యం.
- ఎదురెక్కి వస్తున్న కాళేశ్వర జలాలు చూస్తుంటే మనసు పులకించి పోతుంది.
- బాల్కొండ నియోజకవర్గ రైతులకు ప్యాకేజీ 21 ద్వారా సాగునీరు.
- ప్యాకేజీ 21 ద్వారా వచ్చిన నీటితో పెద్దవాగు,కప్పల వాగు ఎప్పుడూ సజీవంగా ఉంటాయి.
- పైప్ లైన్ ద్వారా ప్రతి మూడు ఎకరాలకు ఒక సాగునీటి ఔట్ లెట్.
- బాల్కొండ నియోజకవర్గ రైతుల పక్షాన సీఎం కేసిఆర్ కు ధన్యవాదాలు.
- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి వెల్లడి

**శుభ తెలంగాణ :**ఎదురెక్కి వచ్చిన కాళేశ్వరం జలాలను ప్యాకేజీ 21 పైప్ లైన్ ద్వారా.. రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆదివారం నాడు భీంగల్ మండలం బడా భీంగల్ గ్రామం వద్ద కప్పల వాగులో విడుదల చేశారు. నీటిని విడుదల చేసిన అనంతరం మంత్రి రైతులు,పార్టీ శ్రేణులతో కలిసి నీటిలో దిగి సంబురాలు చేసుకున్నారు. నీటిని చూస్తూ మురిసిపోయిన మంత్రి వేముల,తన జన్మ ధన్యమైపోయిందని సంబుర పడ్డారు.అభిమానులు మంత్రిని కప్పల వాగు నీటిలో తమ భుజాల మీద మోసుకుంటూ “జై కేసిఆర్, జై ప్రశాంత్ అన్న అంటూ” తమదైన శైలిలో మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. రైతులు,ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి మంత్రిని శాలువాలతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఎన్నడూ చూడని అపూర్వ ఘట్టమని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. **ఈ సందర్భంగా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ...**

వర్షాలు లేకున్నా అన్నదాతకు బాసటగా నిలవడం ఒక్క కేసిఆర్ తోనే సాధ్యమయ్యిందని మంత్రి వేముల స్పష్టం చేశారు. కాళేశ్వరం జలాలు రివర్స్ పంపింగ్ ద్వారా వరద కాలువ నుండి ఎస్సారెస్పీ లోకి చేరుకొని అక్కడి నుండి సారంగాపూర్, మెంట్రాజ్ పల్లి పంప్ హౌజ్ ప్యాకేజీ 20,21 ద్వారా నేడు పెద్ద వాగు, కప్పల వాగులోకి చేరుకున్నాయని తెలిపారు. వాగులోకి ఎదురెక్కి వస్తున్న కాళేశ్వర జలాలు చూస్తుంటే మనసు పులకించి పోతుందని మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. బాల్కొండ నియోజకవర్గ రైతులకు ప్యాకేజీ 21 ద్వారా సాగునీరు అందించేందుకు ఏర్పాట్లు చేశామని అన్నారు.ప్యాకేజీ 21 ద్వారా వచ్చిన నీటితో పెద్దవాగు,కప్పల వాగు ఎప్పుడూ సజీవంగా ఉంటాయన్నారు. రైతులకు పైప్ లైన్ ద్వారా ప్రతి మూడు ఎకరాలకు ఒక సాగునీటి ఔట్ లెట్ ఏర్పాటు చేసి..మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ నల్లా నీరు అందించినట్లు..పొలాల్లోకి వాల్వు ద్వారా సాగునీరు అందివ్వనున్నట్లు తెలిపారు. ఒక సీజన్ లో పంటలు వేయకుండా రైతులు పైప్ లైన్ వేయడం కోసం సహకరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. బాల్కొండ నియోజకవర్గ రైతుల పక్షాన సీఎం కేసిఆర్ కు మంత్రి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఎస్సారెస్పీ వాటర్ అందని బాల్కొండ నియోజకవర్గంలోనీ కొన్ని మండలాల్లోని గ్రామాలు ప్యాకేజీ 21 ద్వారా సస్యశ్యామలం కానున్నాయని మంత్రి ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు,రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రజక వృత్తి దారుల సంఘం జిల్లా సదస్సును జయప్రదం చేయాలి.



- రజక వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్, జిల్లా నాయకులు పున్నం సారయ్య, రామలింగం.
- రజక వృత్తిదారుల సంఘం జిల్లా సదస్సు కరపత్రాల ఆవిష్కరణ.

**శుభ తెలంగాణ : జూలై 16 (తొర్రూర్ డివిజన్ )** తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం మహబూబాబాద్ జిల్లా సదస్సులు జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కన్వీనర్ పున్నం సారయ్య, సంగం జిల్లా నాయకులు నలుగురి రామలింగం లు పిలుపునిచ్చారు. ఆదివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం పోరాటాలతోనే ఇస్త్రీ చేసే వృత్తిదారులకు ఉచిత విద్యుత్ పథకం సాధించడం జరిగిందని.. రజక వృత్తిదారుల సంఘం పోరాటాల ఫలితంగానే బీసీ కార్పొరేషన్ రుణాలు రజకవృత్తిదారులందరికీ ఇవ్వమని కోరగా సుమారు లక్ష మంది ఆన్లైన్ దరఖాస్తు చేసుకోగా వారందరికీ లక్ష రూపాయల రుణం మంజూరి చేయాలని రజక వృత్తిదారుల సంఘం పోరాడుతుందని అన్నారు. ఈనెల 21 7 2023 శుక్రవారం రోజు తొర్రూరు డివిజన్ కేంద్రంలోని అన్నారం రోడ్డు లో ఉన్న తిరుమల ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా సదస్సుకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏదునూరి మదర్, వృత్తిదారుల సంఘం మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ బొల్లం అశోక్ లు హాజరై రజకవృత్తిదారుల సమస్యలపై ప్రసంగిస్తారని ఈ జిల్లా సదస్సును రజక వృత్తిదారులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం తొర్రూరు మండల అధ్యక్ష కార్యదర్శులు నిమ్మల సోమయ్య, పొడగంటి శేఖర్, చింతల సందీప్, రాజు, వెంకన్న, లొంక యాకయ్య, శ్రీకాంత్, పైండ్ల మనోజ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ యువజన సంఘం ఆధ్వర్యంలో బాలెంల సైదులుకు సన్మానం



**శుభ తెలంగాణ :**అడ్డగూడూరు మండల కేంద్రంలోని ఆదర్శ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రజ సేవకుడైన నిత్యం ప్రజలకూ అందుబాటులో ఉంటూ అందరికి తన సహాయ సహకారాలు అందిస్తు ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకున్న బాలెంల సైదులు గారి సేవలకు గుర్తింపుగా నిర్వహించిన ఆత్మీయ సత్కారంలో బాలెంల సైదులు పాల్గొని యువతకి విలువైన సందేశం అందించారు కార్యక్రమంలో గ్రామ అభివృధి కోసం పాటు పడే వివిధ కుల సంఘాల నాయకులను మరియు ఆదర్శ యువజన సంఘం మిత్రులను మరియు గ్రామ యువకులను ఉద్దేశించి, నేను చేస్తున కార్యక్రమాలను కొనసాగించి ప్రజా జీవితంలో ముందుకి వెళ్ళి మన బాధ్యతను సక్రమంగా అమలు చేయాలని కోరారు. సమావేశాన్ని ఉద్దేశించి వక్తలు ప్రసంగం యువకులను ఆకట్టుకున్నది రాబోయే రోజుల్లో యువత ముందున్న అన్ని అవకాశాలను వినియోగించుకొని ఉన్నాత స్థానాలకు చేరాలని ఆకాంక్షించారు. ప్రత్యేక ఆకర్షణగా గ్రామ పంచాయితీ సమ్మె చేస్తున్న సిబ్బంది వచ్చి స్వయంగా సైదులు గారి సేవలను కొనసాగించి అందరికి అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ యాదగిరి, బీసీ సంఘం కార్యదర్శి తుప్పతి బీరప్ప యాదవ విద్యావంతుల సంఘము ప్రధాన కార్యదర్శి పాక సింహాద్రి యాదవ్, మాల కుల పెద్ద మనుషులు ఏలిజాల కృష్ణయ్, మేకల యాదగిరి, బొడ రామస్వామి, ఎలిజాల రామ స్వామి, మేకల సోమయ్య, ఆదర్శ యువజన సంఘం అధ్యక్షుడు మేకల పవన్, గ్రామ పంచాయితీ కార్మికుల మండల అధ్యక్షుడు బాలెంల మల్లయ్య, సామ నర్సిరెడ్డి, రెడ్డి పటేల్, మనుపటి అంజయ్య, ఆదర్శ యువజన సంఘం గౌరవ సలహాదారులు ఎలిజాల అశోక్ నర్సయ్య, ఉపేందర్ మహిళలు యువకులు టీమ్ సైదులు సభ్యులు సకినల బాలరాజు, బండ నరేందర్, బాలెంల జీవన్, పోలెపాక ఉపెందర్, ఎలీజాల పవన్, డప్పు సురేశ్, ఆదర్శ యూత్ ముఖ్య సభ్యులు నీలం నరేష్, ఏలిజాల కిరణ్ ఎలిజాల దానేలు, పెరుమండ్ల నిఖిల్, ఎలిజాల నిఖిల్, బోడ ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


## తొర్రూర్ పట్టణ అభివృద్ధికి అందరూ సహకరించాలి

మున్సిపల్ కమిషనర్ పి, సరస్వతి



**శుభ తెలంగాణ : జూలై 16 (తొర్రూర్ డివిజన్ )**స్వచ్ఛ సర్వేక్షన్ 2023 లో భాగంగా తొర్రూరు పట్టణ ప్రజలందరూ స్వచ్ఛందంగా సిటిజన్ ఫీడ్బ్యాక్ లో పాల్గొనాలని మున్సిపల్ కమిషనర్ పీ,సరస్వతి అన్నారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నగరాలు పట్టణాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని ఉద్దేశంతో కేంద్ర గృహ నిర్మాణ పట్టణ అభివృద్ధి శాఖ ఏటా స్వచ్ఛ సర్వేక్షన్ పేరుతో పోటీలు నిర్వహిస్తుందని అన్నారు. ఈ పోటీలో సిటిజన్ ఫీడ్ బ్యాక్ కలిగి ఉంది ప్రజాభిప్రాయ సేకరణకు 30% మార్కులు అన్ని మున్సిపాలిటీలు దీనిపై దృష్టి సారించాయన్నారు ఎక్కువ సంఖ్యలో సిటిజన్ ఫీడ్ బ్యాక్ సేకరించే 2016 సంవత్సరం నుంచి స్వచ్ఛ సర్వేక్షన్ పోటీలో మున్సిపాలిటీలు మెరుగైన ర్యాంకు సాధించడానికి పౌరుల స్పందన కూడా కీలకమన్నారు ఇందుకోసం తొమ్మిది ప్రశ్నలు కేటాయించారని ఇంటి నుండి రోజు చెత్త సేకరిస్తున్నారా ఇంట్లోనే తడి చెత్తను పొడి చెత్తను వేరు చేస్తున్నార కాలువలు నాళాలు శుభ్రంగా ఉన్నాయా ఆర్ ఆర్ సెంటర్ గురించి తెలుసా. కమ్యూనిటీ టాయిలెట్ ను ఉపయోగించారా. వీటి నిర్వహణ ఎలా ఉన్నాయి డిజిటల్ మ్యాప్ లో వీటిని కనుక్కోవచ్చని మీకు తెలుసా పరిసరాల పరిశుభ్రత కు ఎలా రేటు ఇస్తారు నగరం మొత్తం పరిశుభ్రతకు ఎలా రేటు ఇస్తారు అనే తొమ్మిది ప్రశ్నలను ఆన్లైన్లో పొందుపరిచారని అన్నారు. మొబైల్ నెంబర్లో నమోదు చేసి ఓటిపి లాగిన్ అయ్యాక వివరాలు నమోదు చేయవలసి ఉంటుందన్నారు అందులో వచ్చిన ప్రశ్నలకు అవును కాదు అనే సమాధానాలు చెప్పాల్సి వస్తుందన్నారు కావున తొర్రూరు పట్టణ ప్రజలందరూ తొర్రూరు మున్సిపాలిటీ మెరుగైన ర్యాంకు కోసం ఈ ఫీడ్ బ్యాక్ సహకరించాలని అన్నారు. ఇ సదవకాశం జులై 7 నుంచి ఆగష్టు 16 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు

## గ్రామదేవతలకు కోరంపల్లి లో ఘనంగా బోనాలు



**శుభ తెలంగాణ :**జైపాల్ మెదక్ జిల్లా మండల పరిధిలోని కోరంపల్లి గ్రామంలో ఆషాడ మాసం బోనాలు ఘనంగా ఊరేగించి గ్రామదేవతలకు ముక్కున్నారు సర్పంచ్ నాయికోటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు భక్తులు,నాయకులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
సోమవారం | మేడ్చల్
17 జూలై 2023
www.subhatelangana.in


# ఆషాడమాస బోనాల పండుగ వేడుకల్లో పాల్గొన్న: ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి






**ఎల్బీనగర్, జులై 16 శుభ తెలంగాణ :** ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని పలు కాలనీలలో ఆషాడమాస బోనాల పండుగ సందర్భంగా ఆదివారం స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మన తెలంగాణ సంస్కృతిని ఆచార సంప్రదాయాలను ప్రతిబింబించే విదంగా జానపదులు,బోనాల జాతర పండుగను నిర్వహించారు. బోనాల పండుగ సందర్భంగా మహిళలు, చిన్నారులు బోనాలతో అలరించారు. వర్షాకాలంలో వచ్చే రోగాల నుంచి ప్రజలను, పశువులను, పంటలను కాపాడాలని అమ్మవారిని వేడుకొని నైవేద్యం సమర్పించేదే బోనాలు పండుగ అని అన్నారు.అమ్మవార్ల ఆశీస్సులతో స్వరాష్ట్రం అభివృద్ధి పదంలో దూసుకుపోతున్న వేళ చల్లని తల్లుల దీవెనలతో ప్రజలంతా అష్ట ఐశ్వర్యాలతో ఆనందంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, వివిధ డివిజన్లో అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు,మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారికి ఆర్థిక సహాయం అందించిన దాతలు



మాధవి



దాత గోపిడి అనిల్ రెడ్డి

**శుభ తెలంగాణ :**నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలం కిసాన్ నగర్ గ్రామానికి చెందిన మాధవి (9) గత కొద్దిరోజులుగా కడుపునొప్పితో బాధపడుతూ వైద్యం కోసం ఓ హాస్పిటల్ లో సంప్రదించగా అక్కడ వైద్యులు 20వేల రూపాయలు ఖర్చు అవుతుందని తెలపడంతో వాళ్ల ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడం వల్ల ఇంటి దగ్గరే ఉండిపోయారు. ఇదివరకే తండ్రి మిల్కీరాం క్యాన్సర్ తో బాధపడుతున్నాడు. వీళ్ళ ఆర్థిక పరిస్థితి గమనించిన కిసాన్ నగర్ గ్రామానికి చెందిన 1996-97 పదవ తరగతి సభ్యుడు బాధితురాలిని అమర గోని రాజేష్ గౌడ్ సహాయంతో వైద్య చికిత్స కోసం జిల్లా కేంద్రంలోని హాస్పిటల్ లో చేర్పించారు. మరో దాత కువైట్ లో ఉన్న గోపిడి అనిల్ రెడ్డి ఆ కుటుంబ సభ్యుల ఇబ్బందులను తెలుసుకొని మాధవి వైద్యం పూర్తి ఖర్చులు తాను భరిస్తానని ముందుకు రావడం జరిగిందని తండ్రి మిల్కీరాం తెలిపారు. తన కూతురి వైద్యం చికిత్స కోసం ఆర్థిక సహాయం అందించడానికి ముందుకు వచ్చిన దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ మహంకాళి దేవాలయంలో ఆషాడమాస బోనాలు...

**దేవాలయ ఫౌండర్, మాజీ కౌన్సిలర్ నీళ్ళ అంజన్ కుమార్ యాదవ్...**



**శుభ తెలంగాణ** :వనస్థలిపురం డివిజన్ పరిధిలోని శ్రీశ్రీశ్రీ మహంకాళి దేవాలయంలో ఆషాడమాస బోనాలు పురస్కరించుకొని శ్రీశ్రీశ్రీ మహంకాళి బోనాల జాతర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ ఫౌండర్, మాజీ కౌన్సిలర్ నీళ్ళ అంజన్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతికి, చిహ్నామైన బోనాల పండుగను కాలనీవాసులందరూ ఒక కుటుంబ సభ్యులుగా అమ్మవారి బోనాల పండుగ జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంతోషాలతో అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరారు. నియోజకవర్గంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు అమ్మవారి ఆశీస్సులు పొందారు. అమ్మవారి దయతలిస్తే ప్రజలకు సేవ చేయడానికి ముందుంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వీరస్వామి గౌడ్, పి విజయకుమార్, జనరల్ సెక్రటరీ గోవర్ధన్ గుప్త,కమిటీ సభ్యులు, మహిళ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాఘవేంద్ర నగర్ కాలనీలో ఘనంగా శ్రీశ్రీశ్రీ పోచమ్మ అమ్మవారి బోనాలు...



**ఎల్బీనగర్, జులై 16 శుభ తెలంగాణ :** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర నగర్ కాలనీలో గల పోచమ్మ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి చిహ్నామైన బోనాల పండుగను కాలనీవాసులందరూ ఒక కుటుంబ సభ్యులుగా అమ్మవారి బోనాల పండుగ జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంతోషాలతో అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరారు. నియోజకవర్గంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవాలయ కమిటీ అధ్యక్షులు చేకూరి వెంకటేష్ గౌడ్, చైర్మన్ కల్వకుంట్ల శేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కందకట్ల వెంకట్ రెడ్డి, కోశాధికారి చెరుపల్లి సూర్యనారాయణ, రాఘవేంద్ర నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాపోలు నరసయ్య, చైర్మన్, జిహెచ్ఎంసి వార్డ్ నెంబర్ కోటా రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిలు కైలాస్ నాథ్, బుచ్చిరెడ్డి, కోశాధికారులు నరహరి, హరినాథ్ బాబు, సీనియర్ సిటిజన్స్ ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డి, అడ్వైజర్ మల్లారెడ్డి,కమిటీ సభ్యులు భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భాగ్యలత (బీడీఎల్) కాలనీలో ఆషాడమాస బోనాల వేడుకలు...

**ఎల్బీనగర్, జులై 17 శుభ తెలంగాణ :** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని భాగ్యలత (బిడిఎల్) కాలనీలో ఆషాడమాస బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆషాడమాస బోణాలకు వచ్చే భక్తులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంవత్సరం అమ్మవారిదయతో వర్షాలు సకాలంలో కురిసి పాడిపంటలు పండాలి రైతులు సుఖ సంతోషాలతో చూసుకోవాలని అమ్మవారిని కోరారు. ఈ కార్యక్రమంలో భాగ్యలత (బీడీఎల్) కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కోట మాధవరెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి సుధీర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎం. శంకర్ రెడ్డి, కోశాధికారి డాక్టర్ జె. శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి డాక్టర్ వి.ఏ. బాబు, ఆర్గనైజేషన్ సెక్రటరీ ఎం. బాలసిద్ధులు, కమిటీ సభ్యులు కె.



నాగేశ్వరావు, బిక్షపతి గౌడ్, కె.వి. కృష్ణారెడ్డి, పి. కొండల్ రెడ్డి, టి. రవి, పి. రాజమౌళి, ఎస్. చంద్రశేఖర్, బి. శ్రీనివాస్, సిహెచ్. సమ్మయ్య, కాలనీవాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శిగా మంటిపల్లి సతీష్ యాదవ్ ఎన్నిక



**శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక ఎస్వీ హెూటల్ హాలులో యాదవ విద్యా వంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి ఆనంద్ యాదవ్ ఆధ్వర్యంలో యాదవ విద్యావంతుల వేదిక సన్నాహ సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు చలకాని వెంకట్ యాదవ్,గుండెబోయిన అయోధ్య యాదవ్ హాజరయ్యారు, ఈ వేదికలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అడ్డగూడూరు మండలానికి చెందిన మంటిపల్లి సతీష్ యాదవ్(ఉస్మానియా యూనివర్సిటీ) ని యాదాద్రి భువనగిరి జిల్లా నుండి రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తున్నట్లు యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు చలకాని వెంకట యాదవ్(హైకోర్టు అడ్వకేట్) తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మంటిపల్లి సతీష్ యాదవ్ మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజులలో యాదవ హక్కుల సాధన కోసం, తమకు వచ్చే రిజర్వేషన్లపై పోరాటానికి తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం నూతనంగా నియామకమైన వారిని శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ వెంటనే దేశంలో, రాష్ట్రంలో జనగణన చేసి కులగణన ప్రకారం రాజ్యాధికారంలో అధికారం పంపిణీ చేయాలని పిలుపునిచ్చారు. అన్ని రాజకీయ పార్టీలు జనాభా ప్రకారం 22 ఎమ్మెల్యే టికెట్లు 7 ఎమ్మెల్సీలు 5 ఎంపీ టికెట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. హక్కుల సాధన కోసం ఆగస్టు 13 న హైదరాబాదులోని సరుర్ నగర్ స్టేడియంలో జరగబోయే యాదవ యుద్ధబేరి సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు, ముందుగా సభ పత్రికను వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది నోముల సైదులు యాదవ్, జిల్లా కార్యదర్శి పాక సింహాద్రి యాదవ్, ఉపాధ్యక్షుడు యల్లంల వీరస్వామి యాదవ్, మండల అధ్యక్షుడు లొడంగి మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి శీల మధు యాదవ్, నాయకులు పవన్. వివిధ మండలాల అధ్యక్షులు యాదవ విద్యావంతుల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాఘవేంద్ర నగర్ కాలనీలో ఘనంగా శ్రీశ్రీశ్రీ పోచమ్మ అమ్మవారి బోనాలు...



**ఎల్బీనగర్, జులై 16 శుభ తెలంగాణ :**హయత్ నగర్ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర నగర్ కాలనీలో గల పోచమ్మ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి చిహ్నామైన బోనాల పండుగను కాలనీవాసులందరూ ఒక కుటుంబ సభ్యులుగా అమ్మవారి బోనాల పండుగ జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంతోషాలతో అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరారు. నియోజకవర్గంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవాలయ కమిటీ అధ్యక్షులు చేకూరి వెంకటేష్ గౌడ్, చైర్మన్ కల్వకుంట్ల శేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కందకట్ల వెంకట్ రెడ్డి, కోశాధికారి చెరుపల్లి సూర్యనారాయణ, రాఘవేంద్ర నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాపోలు నరసయ్య, చైర్మన్, జిహెచ్ఎంసి వార్డ్ నెంబర్ కోటా రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిలు కైలాస్ నాథ్, బుచ్చిరెడ్డి, కోశాధికారులు నరహరి, హరినాథ్ బాబు, సీనియర్ సిటిజన్స్ ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డి, అడ్వైజర్ మల్లారెడ్డి,కమిటీ సభ్యులు భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జీవో 46ను రద్దు చేయాలని పోలీస్ అభ్యర్థుల డిమాండ్



**సూర్యాపేట శుభ తెలంగాణ :**పాత పద్ధతిలోనే పోలీస్ నియమకాలు చేపట్టాలని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవాలని కొరుతు కలెక్టర్ కార్యాలయం లో అడిషనల్ కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్ కు పోలీస్ అభ్యర్థులు వినతిపత్రాన్ని అందించారు.జి జీవో 46తో తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల్లో కేవలం ఉమ్మడి హైదబాద్ జిల్లాకు 53శాతం రిజర్వేషన్ కలిపించి మిగతా26 జిల్లాలకు 47 శాతం కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. దీంతో గ్రామీణ ప్రాంతంలో సెలెక్ట్ అయిన అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని పోలీస్ అభ్యర్థులు, మస్కాపురం నిరేశ్,దరవాత్ అశోక్, జగదీశ్, కొరివి గణేష్, తిప్పని వినోద్, గణేష్ గుంజలూరు, భూక్యా అవినాష్, రాయుడు, లోకేష్, బాలకృష్ణ పేర్కొన్నారు.

## మున్నూరు కాపు సంఘం బాధ్యులు ఐకమత్యం తో ముందుకు సాగాలి.,

**మున్నూరు కాపు సంఘం డివిజన్ ప్రెసిడెంట్ జలగం శ్రీనివాస్.,**



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :** తొర్రూర్ డివిజన్ కేంద్రము లోని స్థానిక మున్సిపాలిటీ పట్టణము లో మున్నూరు కాపు సంఘం బాధ్యులు ఐకమత్యం తో ముందుకు సాగాలని జలకం.శ్రీనివాస్,అన్నారు,ఆదివారం పాటిమీద దేవాలయం లో మున్నూరు కాపు సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపులు సంఘం బలోపేతం కార్యాచరణ తదితర అంశాల పై చర్చించడం జరిగిందన్నారు కాపులు ఐక్యం గా ఉంటేనే ఏదైన సాధించుకోవచ్చు అని కాపుల సమస్యలు పరిష్కరించేందుకు ఎల్లప్పుడు అందుబాటు లో ఉంటామని వ్యవసాయమే ప్రధాన వృత్తి గా మున్నూరు కాపు కులస్తులు జీవిస్తున్నారని కాపు బిడ్డలంత రైతు బిడ్డల ని అన్నారు,23,వ తారీకు ఆదివారం రోజున మున్నూరు కాపు నూతన కమిటీ ని ఎన్నుకొనుట కు నిర్ణయించడం జరిగిందన్నారు. సంఘం బలోపేతం చేయడమే లక్ష్యం గా ప్రతి ఒక్క కాపు బిడ్డ ముందుకు రావాలని పిలుపునిచ్చారు,ఇప్పటికే మున్నూరు కాపు సభ్యత్వం 30 మంది ని తీసుకోవడం జరిగిందని,కార్యక్రమం లో పరపతి సంఘం లో 12,మంది సభ్యులు జాయిన్ అయ్యారని అన్నారు.ఇదే స్ఫూర్తి తో కాపు కులస్తులందరు ముందుకు సాగాలని అన్నారు.కార్యక్రమం లో,ఉప్పు,తిరుమలయ్య.ఆకుల పుల్లయ్య.కొమ్ము దేవేందర్. మూల చంద్రశేఖర్.గడల శ్రీనివాస్.సలుగు నాగన్న. సలుగు నరసయ్య.ఆకుతోట యాకన్న.గాండ్ల వెంకన్న. మారుపెల్లి రవికుమార్. సుకన్య.పాలిశెట్టి.శ్రీనివాసరావు.జలకం శివకుమార్.జలకం నవీన్.బల్లకారి.సోమయ్య.మలిశెట్టి.యాకయ్య.పుప్పాల.కిరణ్,తదితరులు,పాల్గొన్నారు.

### పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**శుభ తెలంగాణ :**గీసుకొండ మండలంలోని కొనాయి మాకుల లో గల పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో శని త్రయోదశి సందర్భంగా పంచముఖ హనుమాన్ ని ప్రత్యేకంగా అలంకరించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శని గ్రహ దోషాలతో బాధపడుతున్న వారు శనివారం ఆంజనేయ స్వామి ని దర్శించుకుంటే శని దోష ప్రభావం తగ్గుతుందని నమ్మకం. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు. అర్చనలు చేయించుకున్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com